ప్రజాశక్తి
ఆదివారం 01 అక్టోబర్ 2023
5
కర్నూలు



జిపిఎస్ పట్ల వ్యతిరేకత

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేస్తూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుపై సర్వత్రా వ్యతిరేకత కొనసాగుతోంది. ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు ఆదేశాలనుసారం ఆర్థిక సంస్కరణల అమలులో భాగంగా గతంలో 2004లో ఎన్‌డిఎ ప్రభుత్వం పిఎఫ్ఆర్‌డిఎ బిల్లును తీసుకొచ్చింది. ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీంను రద్దు చేసి సిపిఎస్ విధానాన్ని తెరమీదకి తీసుకొచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని అమలు చేస్తూ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సిపిఎస్ విధానం రద్దు పట్ల ఎలాంటి నిర్ణయమూ తీసుకోకపోవడంతో ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేసిన జగన్మోహన్ రెడ్డి ఈ విధానాన్ని రద్దు చేస్తామని హామీఇచ్చారు. ఒపిఎస్ విధానాన్ని అమలు చేస్తామని హామీఇచ్చారు. ఈ హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం దృష్టి సారించకుండా నాలుగున్నర సంవత్సరాల పాటు మంత్రుల కమిటీ పేరుతో కాలయాపన చేసింది. ఇప్పుడు సిపిఎస్ స్థానంలో జిపిఎస్ అమలు చేస్తామని ప్రకటిస్తూ అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లును మూడు సంవత్సరాల్లోపు సవరణ వేసుకునేందుకు అవకాశం కల్పించి అనంతరం పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు పూనుకున్నారు. ఉద్యోగులకు సంబంధించిన మూల వేతనంలో 10 శాతం నేరుగా తీసుకుని వాటిని షేర్ మార్కెట్లలో పెడతారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద 10 శాతం మాత్రం చెల్లించదు. ప్రభుత్వం చెబుతున్నట్లుగా జిపిఎస్ విధానం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ కాదని ఉద్యోగ, ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులు విరమణ చెందిన అనంతరం పెన్షన్ వస్తుందో లేదో కూడా గ్యారెంటీ ఇవ్వలేని ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముక్తకంఠంతో అమలు చేసేందుకు పూనుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిపిఎస్ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ గత రెండు రోజులుగా అనేక ప్రాంతాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు జిపిఎస్ బిల్లు పత్రాలను దహనం చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

విద్యా రంగ సమస్యలపై...

విద్యా రంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి చేపట్టారు. విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ గేట్లు ఎక్కి లోపలికి వెళ్లేందుకు యత్నించారు. వారిని పోలీసులు నిలువరించడంతో పోలీసులకు, ఎస్ఎఫ్ఐ నాయకులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. చివరికి అధికారులు వచ్చి వినతి పత్రం స్వీకరించారు.

ప్రాజెక్టుల్లోకి చేరని నీరు..

జిల్లాలోని ప్రాజెక్టుల్లోకి వరద నీరు వచ్చి చేరడం లేదు. ఎగువన వర్షాలు కురవకపోవడంతో శ్రీశైలం జలాశయానికి చుక్క నీరు కూడా రావడం లేదు. అలాగే తుంగభద్ర జలాశయానికి కూడా ఎగువ నుండి నీరు వచ్చి చేరడం లేదు.

హరిత విప్లవ పితామహుడు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ప్రభాకర్‌రెడ్డి - ఎంఎస్.స్వామినాథన్‌కు సిపిఎం ఘన నివాళి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త హరిత విప్లవ పితామహుడు ఎంఎస్.స్వామినాథన్ మృతి బాధాకరమైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ తెలిపారు. శనివారం సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశం సందర్భంగా సంతాప సభలో నివాళులర్పించారు. సంతాప సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ అధ్యక్షత వహించారు. కె. ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ ఆహార వృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు. తన పరిశోధనలతో మేలైన వరి వంగడాలను సృష్టించారని తెలిపారు. 1943లో బెంగాల్‌లో చోటు చేసుకున్న క్షామాన్ని చూసిన స్వామినాథన్ తన మనసు మార్చుకుని వ్యవసాయ పరిశోధనల వైపు అడుగులు వేశారన్నారు. త్రివేంద్రంలోని మహారాజా కాలేజీలో జువాలజీ నుంచి డిగ్రీ పట్టా పొందారన్నారు.


నివాళులర్పిస్తున్న నాయకులు

వ్యవసాయరంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం నియమించిన కమిటీలో స్వామినాథన్ కీలకంగా వ్యవహరించారని వారన్నారు. ఇలాంటి మహా వ్యక్తి లేకపోవడం వ్యవసాయ రంగానికి తీరని లోటన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారన్నారు. ఎమ్మెస్ స్వామినాథన్ కరువు, రైతాంగ ఆత్మహత్యలు అప్పులు, కరువు పీడిత ప్రాంతాలను దేశం నలుమూలలా పర్యటించి రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన కమిటీలో ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసులు ప్రభుత్వానికి అందజేశారన్నారు. రైతులకు మద్దతు ధర చట్టబద్ధత కోసం అవిశ్రాంతంగా పోరాడిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. పెట్టుబడికి ఎంత ఖర్చు అవుతుందో దానికి అదనంగా 50శాతం ధర నిర్ణయించి మద్దతు ధర అమలు జరపాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫారసులు చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పద్మశ్రీ పద్మభూషణ్ ,పద్మ విభూషణ్ రామన్ మెగాసేసే లాంటి ఎన్నో పురస్కారాలను అవార్డులను అందుకున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.రామాంజనేయులు ,పిఎస్.రాధాకృష్ణ , నారాయణ ,జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లాలో 456 'జగనన్న సురక్ష' శిబిరాలు

- కలెక్టర్ డాక్టర్ జి.సజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. శనివారం కర్నూలు పెద్ద మార్కెట్ సమీపంలోని వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్ లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 428, పట్టణ ప్రాంతాల్లో 28 వైద్య శిబిరాలను నిర్వహిస్తామన్నారు. ప్రతి మండలంలో, మునిసిపాలిటీలో రోజుకు ఒక క్యాంపు చొప్పున నిర్వహిస్తున్నామని తెలిపారు. మెడికల్ క్యాంప్‌లో స్పెషలిస్టుల ద్వారా వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ బివై.రామయ్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, కార్పొరేటర్లు, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి చర్యలు

- ప్రజాప్రతినిధులు అధికారులతో ప్రధాని మోడీ

గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రి మోడీ ప్రజా ప్రతినిధులను అధికారులను కోరారు. ఢిల్లీ నుండి ప్రధానమంత్రి మోడీ స్థానిక సంస్థల అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు అధికారులతో నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు, జిల్లా పరిషత్ సిఇఒ నాసర్ రెడ్డి , జిల్లా నీటి యాజమాన్య సంస్థ డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ఇవిఎం గోడౌన్‌లో కలెక్టర్ తనిఖీ

స్థానిక కలెక్టరేట్ లోని ఇవిఎం గోడౌన్స్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ యాక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్స్ (ఎటిపి) ఆఫ్ ఇవిఎంలో భాగంగా బెల్ కంపెనీ నుంచి వచ్చిన ఐదుగురు ఇంజనీర్లు వివి ప్యాట్స్‌ను పరిశీలించడం జరిగిందన్నారు. ఆదివారం జిల్లాకు 7020 బ్యాలెట్ యూనిట్లు, 5460 కంట్రోల్ యూనిట్లు రానున్నాయని, వచ్చిన ఓటింగ్ యంత్రాలను పకడ్బందీగా భద్రపరచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా భద్రతాపరంగా తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఫస్ట్‌లెవెల్ చెకప్ నోడల్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

ప్రధాని వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

ఈవిఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

జగనన్న ఆరోగ్య సురక్షను పరిశీలిస్తున్న కలెక్టర్

జిపిఎస్ బిల్లు వెనక్కి తీసుకోవాలి : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జిపిఎస్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రంగన్న, నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రంగన్న,నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి రవికుమార్‌లు మాట్లాడారు. ప్రభుత్వం పాఠశాల తరగతి గదుల రూపు రంగు మార్చితే విద్యారంగం అభివృద్ధి చెందినట్లు కాదన్నారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే దిశకు తీసుకువెళుతుందన్నారు. ఉద్యోగులు కాంట్రిబ్యూషన్ లేని విధంగా పాత పెన్షన్ విధానాన్ని కోరుకుంటే ప్రభుత్వం తాను సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పి జిపిఎస్ విధానాన్ని బలవంతంగా ఉద్యోగుల తలపై రుద్దడం చాలా అన్యాయమన్నారు. ఉపాధ్యాయులకు బోధినేతర పనులను అప్పగించడం ద్వారా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాండురంగారెడ్డి, నరసింహులు, తిక్క స్వామి కాసింజి, సంజీవుడు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎపిటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా అభివృద్ధిపై చర్చ సాగాలి

ప్రజాశక్తి- కర్నూల్ కలెక్టరేట్

కర్నూలు జిల్లా అభివృద్ధిపై చర్చ సాగాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా మేధావుల ఫోరం ఆధ్వర్యంలో ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల , టౌన్ మోడల్ కళాశాలలో కర్నూలు జిల్లా ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లస్టర్ వర్సిటీ వైస్ ఛాన్సలర్ సాయి గోపాల్ కర్నూలు జిల్లా మేధావుల ఫోరం నాయకులు మన్సూర్ రహ్మాన్, కె. చెన్నయ్యలు మాట్లాడారు. కర్నూలు జిల్లా అభివృద్ధిలో వెనుకంజలో నిలిచిందన్నారు. కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధిపై చర్చలు నిర్వహించి పాలక ప్రభుత్వాలు ఇప్పటికైనా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, టౌన్ మోడల్ కళాశాల ప్రిన్సిపల్ సుంకన్న పాల్గొన్నారు.

9 వరకు పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ

- డిఆర్ఒ మధుసూదన్ రావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అక్టోబర్ 9 వరకు పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రక్రియను నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు, రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో స్పెషల్ సమ్మరీ రివిజన్ – 2024 పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా రెవెన్యూ అధికారి సమావేశం నిర్వహించారు. ముసాయిదా ఓటర్ల జాబితాను అక్టోబర్ 17న బదులుగా అక్టోబర్ 27న ప్రచురిస్తామన్నారు. క్లెయిమ్స్‌లు, అభ్యంతరాలను అక్టోబర్ 27 నుండి డిసెంబర్ 9వరకు ఫైల్ చేయవచ్చని తెలిపారు. ఫైల్ చేసిన క్లెయిములు, అభ్యంతరాలను డిసెంబర్ 26 వ తేదీ లోపల పరిష్కరిస్తారన్నారు. 2024వ సంవత్సరం జనవరి 5వ తేది నాటికి ఓటర్ల జాబితా తుది ప్రచురణ జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులకు జిల్లా రెవెన్యూ అధికారి వివరించారు. సమావేశంలో బిఎస్‌పి జిల్లా ఇంఛార్జి జి.అరుణ్ కుమార్, బిజెపి పార్టీ ప్రతినిధి నరసింహవర్మ, వైసిపి జనరల్ సెక్రెటరీ కె.పుల్లారెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నగర ప్రెసిడెంట్ జాన్ విల్సన్, తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ ఎల్‌వి.ప్రసాద్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సిబ్బందిని ఎందుకు పెంచరు?

- పిపిఎస్ సూటి ప్రశ్న

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగరంలో పలు ప్రాంతాల్లో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తున్నందున ప్రజలు అసౌకర్యానికి గురై ప్రభుత్వంపై శాపనార్థాలు పెడుతూ ప్రయాణిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇంటి పన్నులు చెత్త పన్ను పెంచడంపై ఉన్న శ్రద్ధ పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచడంపై లేదని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో కాలువలు శుభ్రం చేసే పురుష కార్మికులు పదేళ్ల క్రితం కంటే ప్రస్తుతం తక్కువగా ఉన్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టు మహిళా కార్మికులపై నగర పారిశుధ్యం ఆధారపడిందన్నారు. కాంట్రాక్టు మహిళా కార్మికులు చెత్త సేకరణకే సరిపోతున్నారని...రెండు మూడు సంవత్సరాలు గడిచినా మురుగు కాలువలు శుభ్రం చేసే దిక్కే లేదన్నారు. కాలువలు నిండిపోయి దోమల బాధతో పాటు నెలలపు తరబడి రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తుందన్నారు. సిల్ట్‌తో కాలువ నిండిపోయి రోడ్డు పైకి నీళ్లు వస్తే కాలువలను కూలగొట్టి కొత్త కాలువలు నిర్మించడం తప్ప పారిశుధ్య కార్మికుల కొరతపై ఎవరు స్పందించడం లేదన్నారు. ఉదాహరణకు పంపు సమీపంలోని ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ దగ్గర నుండి సీతారామరాజు, పివి నరసింహారావు నగర్, ఇల్లూరు నగర్ మీదుగా ఇందిరాగాంధీ నగర్ వరకు దాదాపు నాలుగు నెలల నుండి మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తూనే ఉందన్నారు. ఈరోజు పరిస్థితి చూస్తే చెరువు తెగిపోవడం లేదా వరదలొచ్చిన సందర్భాల్లాగా పై ప్రాంతంలో మురుగు నీరు దాదాపు కిలోమీటర్ పొడవునా ప్రవహిస్తూనే ఉందన్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతితులు వెంటనే స్పందించి పురుష కార్మికులను అదనంగా నియమించి మురుగు నీరు రోడ్లపై రాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నిరసననుద్దేశించి మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర

అక్రమ అరెస్టులు సిగ్గుచేటు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి ఉదయ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర అన్నారు. కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య సర్కిల్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి ఉదయ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర , జిల్లా నాయకులు మైన , ఎస్ఎఫ్ఐ సిటీ ఉపాధ్యక్షులు మల్లేష్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని విజయవాడలో ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. సంక్షేమ హాస్టళ్లలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ధరలకు అనుగుణంగా మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలన్నారు. అద్దె భవనాలు కాకుండా సొంత భవనాలు నిర్మించాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని న్యాయమైన డిమాండ్లతో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులని పోలీసులు దాడి చేసి వారిని కొట్టి అక్రమంగా అరెస్టు చేయడం చాలా సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా అరెస్ట్ అయిన నాయకులను విడిచి పెట్టాలన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్ , తేజ తదితరులు పాల్గొన్నారు.

పోలకల్ లో ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ మండలం పోలకల్‌లో శనివారం ఎమ్మెల్యే సుధాకర్ ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలపై ప్రజలకు అధికారుల, సిబ్బంది సమక్షంలో అవగాహన కల్పించారు. అలాగే అన్నీ ఆరోగ్య సమస్యలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని ఆరోగ్య సురక్షలో సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి సందీప్, ఇంచార్జి ఎంపిడిఒ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-సి బెళగల్: ఎంపి స్పెషల్ పాఠశాలలో ప్రభుత్వ వైద్యులు రత్నకుమారీ, హరిచంద్రుడు, శ్రావణిలు శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 350 మంది పాల్గొని ఆయా పరీక్షలు చేయించుకొన్నారు. వైద్యులు అవసరమైన మందులు ఉచితంగా అందజేయడంతో స్పందన లభించింది.

వృద్ధాప్యం ఎవరికీ శాపంగా మారకూడదు

నేడు ప్రపంచ వృద్ధుల దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మనిషి జీవితంలో ఎవరికి వృద్ధాప్యం శాపంగా మారకూడదని, ప్రతి ఒక్కరు వృద్ధులను గౌరవించడం అలవాటు చేసుకోవాలని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూలు గాయత్రి ఎస్టేట్‌లోని శ్రీ గురుదత్త పాలీ క్లినిక్‌లో అక్టోబర్ ఒకటిన ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా నిరుపేదవృద్ధ మహిళలు సంతోషంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఆయన చీరలను పంపిణీ చేశారు. డాక్టర్ శంకర్‌శర్మ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి అక్టోబర్ ఒకటిని ప్రపంచ వృద్ధుల దినోత్సవంగా ప్రకటించిందని వివరించారు. మనిషి జీవితంలో బాల్యం, యవ్వనం, కౌమారం, వృద్ధాప్యమని నాలుగు దశలు ఉంటాయన్నారు. వృద్ధాప్యం దశ మాత్రం కొందరికి శాపంగా మారుతుందని చెప్పారు. వృద్ధాప్యంలో వృద్ధులకు మానసిక శారీరక సమస్యలు వచ్చే అవకాశం ఉందని, బిపి, షుగర్, కీళ్ల నొప్పులు, న్యూరోలాజికల్ లాంటి అనేక ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆందోళనలో ఉన్న వృద్ధులకు ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. గతంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో వృద్ధులకు చాలా గౌరవం ఉండేదని, ప్రస్తుతం ఉమ్మడి కుమ్మడి కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో వృద్ధులు వృద్ధాప్యంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించారు. వృద్ధాప్యంలో నిరాధరణకు గురైన వారిని చేరదీసి ఆదరించేందుకు వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. చాలామంది వద్ధులు తమ సంపాదన మొత్తాన్ని తమ పిల్లల పేర రాసి ఇచ్చి తమ వద్ద ఏమీ లేక వృద్ధాప్యంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. వృద్ధాప్యంలో ఇలాంటి ఇబ్బందికర పరిస్థితిలు ఎదురు కాకుండా ప్రతి ఒక్కరు తమ వద్ద ఆర్థిక వనరులు ఉండేలా చూసుకోవాలని సూచించారు. నిరుపేద వృద్ధులకు సహాయం చేసేందుకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.

వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర శర్మ

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి లక్ష్యం

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్, ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ అన్నారు. నగరంలోని స్థానిక కింగ్ మార్కెట్, వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్ లోని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును రాయలసీమ ఇన్‌ఛార్జి పొన్నపు రామసుబ్బారెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ ఏ నాయకుడు ఆలోచించని విధంగా పేద ప్రజల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించారన్నారు. నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 45 రోజులు పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారన్నారు. ప్రజలకు దీని ద్వారా బిపి, షుగర్, హిమోగ్లోబిన్, మూత్ర, మలేరియా, డెంగ్యూ, చార్కోల్ టెస్టులను చేస్తున్నారన్నారు. ఇంకా ఏమైనా ఇబ్బందులు వుంటే స్పెషలైజేషన్ డాక్టర్లకు చూపించి మందులు ఇవ్వనున్నారని చెప్పారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, వైసిపి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మద్దయ్య, స్టాండింగ్ కమిటీ సభ్యులు కైప పద్మలత రెడ్డి, కార్పొరేటర్ రాజరాజేశ్వర్ రెడ్డి, షాషావలి, విజయలక్ష్మి, వైసిపి నాయకులు ఖాదర్‌బాషా, కేదార్నాథ్, నవీన్, ఫైరోస్ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ సంజీవ్‌కుమార్, ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ , తదితరులు

ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి- క్రిష్ణగిరి

గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సంపూర్ణంగా వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. శనివారం క్రిష్ణగిరి మండలంలోని అమకతాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీ దేవమ్మ ప్రారంభించారు. స్థానిక సర్పంచు సర్వేశ్వరి బాలు, వైసిపి నాయకులు , కృష్ణారెడ్డి మధుసూదన్ నాయుడు, పూలమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు.

కర్నూలు టిడిపి జిల్లా కార్యాలయం వద్ద విజిల్స్ వేస్తున్న టిజి.భరత్, సోమిశెట్టి

విజిల్స్ వేస్తూ మోత మోగించిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా విజిల్స్ వేస్తూ టిడిపి శ్రేణులు మోత మోగించారు. కర్నూలు జిల్లా కార్యాలయం వద్ద రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూల్ నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి టిజి భరత్ నాయకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ఎన్నడూ తప్పు చేయడన్నారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. పాణ్యం మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జి గౌరు చరిత రెడ్డి వారి నివాసం ముందు మాధవి నగర్ లో విజిళ్లు, కార్ హరన్లతో, స్టీల్ ప్లేట్ లతో గుడి గంటలతో, జగన్ మోహన్ రెడ్డికి ఆవరించిన మత్తు వదిలేలా మోత మోగించాల్సిందే అని శబ్దాలతో నిరసన చేసారు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి,కల్లూరు అర్బన్ నాయకులు పల్లె రఘునాథ్ రెడ్డి,పంధిపాడు అయ్యపు రెడ్డి,తెలుగు యువత మహేష్ నాయుడు,కిరణ్, యశ్వంత్ రెడ్డి ఖాద్రీ,మదు నాయక్,అంజి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చెన్నమ్మ సర్కిల్‌లో సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎన్వి రామకృష్ణ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మోత మోగించారు విజిల్స్ పీకలు బైక్ హారన్ లు గరిటెలు ప్లేట్లు తీసుకుని పెద్ద ఎత్తున శబ్దాలు చేశారు. ఉలిందకొండ, తదితర సెంటర్లలో కూడా కార్యక్రమం నిర్వహించారు.

మాధవనగర్ గౌరు నివాసం ముందు విజిల్స్ వేసి నిరసన తెలుపుతున్న గౌరుచరిత, దితరులు


చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలం పసుపల గ్రామంలో యువనేత బొగ్గుల దస్తగిరి నాయకత్వంలో శనివారం రాత్రి బైకుల లైట్లు వెలిగించి నిరసన తెలిపిన టిడిపి కార్యకర్తలు

తహశీల్దార్ కార్యాలయంలో ఎసిబి దాడులు

- అదుపులో కోటెకల్ విఆర్ఒ, జూనియర్ అసిస్టెంట్
- వాల్యూషన్ సర్టిఫికెట్ కోసం రూ.4 వేలు డిమాండ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎసిబి అదుపులో ఉన్న విఆర్ఒ, జూనియర్ అసిస్టెంట్

ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయంలో అవినీతి శాఖాధికారులు దాడులు చేశారు. ఇద్దరు అధికారులను పట్టుకున్నారు. మండలంలోని కోటెకల్ గ్రామానికి చెందిన తెలుగు జయరాముడు వాల్యూషన్ సర్టిఫికెట్ కోసం విఆర్ఒ శ్రీనివాసులును సంప్రదించారు. విఆర్ఒ శ్రీనివాసులు, కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు రూ.4 వేలు డిమాండ్ చేశారు. రైతు ఎసిబి అధికారులను సంప్రదించడం జరిగింది. కోటెకల్ గ్రామానికి చెందిన తెలుగు జయరాముడు ఎసిబి అధికారులను ఆశ్రయించారు. శనివారం కార్యాలయంలో ఉన్న అధికారులకు రూ.4 వేలు ఇస్తుండగా అక్కడే మాటుగా ఉన్న ఎసిబి అధికారులు ఇద్దరినీ అదుపులో తీసుకొని విచారించారు. ఈ విషయాన్ని ఎసిబి డీఎస్పీ వెంకటాద్రి ధ్రువీకరించారు. ఎసిబి సిఐలు తేజేశ్వరరావు, కృష్ణారెడ్డి, ఇంతియాజ్ బాష, వంశీనాథ్, కృష్ణయ్య, ఎస్ఐ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

సమాజానికి ఉపయోగపడే రచనలు అవసరం

- తెలుగు పండితులు సెక్యూరి భాస్కర్

ప్రజాశక్తి - దేవనకొండ

పుస్తకావిష్కరణ చేయిస్తున్న కరస్పాండెంట్ రఘునాథ్

రచయితలు మానవతా దృక్పథంతో, సమాజానికి ఉపయోగపడే పుస్తకాలు రాసినప్పుడే మేలు జరుగుతుందని తెలుగు పండితులు సెక్యూరి భాస్కర్ సూచించారు. దేవనకొండ ఎఫ్ఆర్ హైస్కూల్‌లో శనివారం మట్టి బొమ్మలు, రచయిత మానవతా, అనే పుస్తకాలను పాఠశాల కరస్పాండెంట్ రఘునాథ్, ప్రధానోపాధ్యాయులు ఉచ్చీరప్ప ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సాహిత్యం వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. కవులు సమాజంలో జరుగుతున్న సంఘటనలను, అన్యాయాలను, అక్రమాలను తీసుకొని, జనాలను చైతన్యం చేయడానికి ఇలాంటి రచనలను చేస్తుంటారని చెప్పారు. సంఘటనల ఆధారంగా అనేక కథలను రాస్తుంటారని తెలిపారు. సాహిత్యం అంటేనే సమాజ హితాన్ని కోరేదన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అన్నట్లు తెలుగును విద్యార్థులు బాగా నేర్చుకోవాలని తెలిపారు. మాతృభాషా ద్వారానే విషయం ఆకలింపజేసుకొని అవగాహన పెంచుకుంటారని చెప్పారు. పుస్తకాల రచయిత సవప్ప గారి ఈరన్నను, సక్కిరి భాస్కర్‌ను, వెంకటేశ్వర్లు దుశ్శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. రంగన్న, తిక్కయ్య, ఉపాధ్యాయులు రంగస్వామి, ప్రకాష్, వసంతకుమారి, జి.గోపాల్, ప్రకాష్, శ్రావణి, రంగస్వామి పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీలతో సృజనాత్మకత

- ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్

ప్రజాశక్తి - కోసిగి

వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు వ్యాస రచన పోటీలు దోహదపడతాయని కోసిగి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్, జెవివి నాయకులు శంకరయ్య తెలిపారు. శనివారం 'మతసామరస్యం, దాని ఆవశ్యకత' అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే అన్ని మతాలను గౌరవించే విధంగా సంస్కృతిని పెంపొందించుకోవాలని తెలిపారు. నేటి పరిస్థితుల్లో సమాజంలో మతాల మధ్య అపనమ్మకాలు పెంపొందించడానికి కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నాయని, ఇది దేశానికి శ్రేయస్కరం కాదని చెప్పారు. ఒక మతం మరో మతాన్ని గౌరవించాలని కోరారు.

ఉచిత వైద్య పరీక్షలతో పాటు వైద్యం

- ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఇంటింటికీ ఉచిత వైద్య పరీక్షలతో పాటు వైద్యం అందించడమే 'జగనన్న ఆరోగ్య సురక్ష' లక్ష్యమని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో భాగంగా అందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయనున్నారని తెలిపారు. ప్రతి కుటుంబాన్నీ వైద్య బృందాలు కలిసి ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్లతో ప్రజలకు కావాల్సిన వైద్యం అందించడం కోసం 'జగనన్న ఆరోగ్య సురక్ష' చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజారోగ్యమే లక్ష్యం...

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు
- 'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రారంభం

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరిలో మాట్లాడుతున్న

రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రవేశపెట్టారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. శనివారం ఆస్పరి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రి గుమ్మనూరు జయరామ్ హాజరయి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్య నిపుణులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనారోగ్యానికి గురైన ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచి మూలింటి రాధమ్మ, కెడిసిసి జిల్లా డైరెక్టర్ రాఘవేంద్ర అధ్యక్షతన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి జయరామ్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రజలందరికీ సంపూర్ణ వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 'జగనన్న ఆరోగ్య సురక్ష'ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో విద్య, వైద్యంతో పాటు ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని కోరారు. అంతకుముందు మంత్రి జయరామ్‌కు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, బాణసంచా కాలుస్తూ స్వాగతం పలికారు. దేవరగట్టు శ్రీమాల మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, మాజీ కన్వీనర్ రామాంజనేయులు, మండల కన్వీనర్ పెద్దయ్య, కో కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు రాజగోపాల్ రెడ్డి, సొసైటీ సిఇఒ అశోక్, ఎంపిటిసి రాధాకృష్ణ, సిడిపిఒ నిర్మల దేవి, ఎంపిడిఒ రాణెమ్మ, డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు (రూరల్) మండలం బనవాసి గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు. **మంత్రాలయం** మండలం రాంపురం గ్రామంలో 'జగనన్న సురక్ష'ను వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డితో కలిసి ఎంపిపి గిరిజమ్మ ప్రారంభించారు. గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కంటి వెలుగు సేవలను పరిశీలించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించి, వంటకాలను రుచిచూసి, మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ నారాయణ మూర్తి, ఎంపిడిఒ మణిమంజరి, తహశీల్దార్ చంద్రశేఖర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. అంతకుముందు ఎంపిపి గిరిజమ్మకు మండలాధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డికి వైద్య శాఖ తరపున శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. ఐఒఆర్‌డి ప్రభావతి, ఐసిడిఎస్ సిడిపిఒ నాగమణి, సూపర్‌వైజర్లు నాగలక్ష్మి, భాగ్యలక్ష్మి, వైద్యాధికారు లు వసంత కుమారి, భావన, సురేష్, గోవిందమ్మ, పిల్లల డాక్టర్ మురార్జీ, జనరల్ ఫిజీషియన్ కుమార్ నాయుడు పాల్గొన్నారు. **కోసిగి** సర్పంచి ఎస్.అయ్యమ్మ అధ్యక్షతన కోసిగి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో కోసిగి పిహెచ్‌సి డాక్టర్లు మనోజ్ కుమార్, అభిరూప్ ఆధ్వర్యంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. తహశీల్దార్ రుద్రగౌడ్, ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, ఆర్ఐ తిక్క స్వామి, వైసిపి యువ నాయకులు రాజేష్ పాల్గొన్నారు. **చిప్పగిరి** మండలం బెల్డోన గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' నిర్వహించారు. ప్రజలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రక్తంలో హిమోగ్లోబిన్ శాతం, బీపీ, షుగర్, మలేరియా, డెంగీ, మూత్ర పరీక్షలు, హెచ్ఐవి, హెచ్‌బిఎస్ వంటి పరీక్షలు నిర్వహించారు. జిల్లా నుంచి వచ్చిన గైనకాలజిస్ట్ డాక్టర్ పవిత్ర, డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, డాక్టర్ షేక్షావలీ, ఆలూరు నుంచి డాక్టర్ శేఖర్, స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి జమీల్ అహ్మద్‌లు శిబిరానికి హాజరైన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం రోగులకు అవసరమైన మందులను శిబిరంలోని ఉచితంగా అందజేశారు. తహశీల్దార్ లక్ష్మీనారాయణ, వైద్యాధికారి జమీల్ అహ్మద్, వైసిపి బెల్డోన గ్రామ నాయకులు గోవిందు, చిప్పగిరి పిహెచ్‌సి సిహెచ్‌ఒ వెంకటేశ్వర్లు, ఫార్మాసిస్ట్ కృష్ణ పాల్గొన్నారు.

చిప్పగిరిలో...

ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న జగన్మోహన్‌రెడ్డి

మంత్రాలయంలో మాట్లాడుతున్న ఎంపిపి గిరిజమ్మ

కోసిగిలో మాట్లాడుతున్న సర్పంచి అయ్యమ్మ

నివాళులర్పిస్తున్న కోట్ల సుజాతమ్మ

అనారోగ్యంతో వైకుంఠం లక్ష్మణ చౌదరి మృతి

- నివాళులర్పించిన కోట్ల సుజాతమ్మ

ప్రజాశక్తి - చిప్పగిరి

టిడిపి సీనియర్ నాయకులు, కెడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ వైకుంఠం శ్రీరాములు అన్న కుమారుడు వైకుంఠం లక్ష్మణ చౌదరి శనివారం అనారోగ్యంతో చిప్పగిరిలో తన స్వగృహంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ లక్ష్మణ చౌదరి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వైకుంఠం లక్ష్మణ చౌదరి మృతి తీరని లోటని తెలిపారు. వారి కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటామన్నారు. అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు వన్నాల ఆంజనేయులు పాల్గొన్నారు.

'ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి'

ప్రజాశక్తి -పెద్దకడబూరు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఉపాధ్యాయులు కోరారు. శనివారం పెద్దకడబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు సువర్ణ, జోషి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, అప్పుడే వాతావరణ సమస్యలు తలెత్తవని తెలిపారు.

బియ్యం పంపిణీని సక్రమంగా చేపట్టాలి : సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - ఆదోని

కార్డు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లూ జరగకుండా చూసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం ఆదోనిలోని పౌర సరఫరాల గోడౌన్ పాయింట్‌ను తనిఖీ చేశారు. గోడౌన్‌లోని రేషన్ నిల్వ, రికార్డ్స్, భద్రత తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పౌర సరఫరాల ఉప తహశీల్దార్ వలీ బాష, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పప్పు శనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - హాలహర్వి

హాలహర్వి ఆర్‌బికెలో వైసిపి మండల కన్వీనర్ భీమప్ప చౌదరి ఆధ్వర్యంలో శనివారం పప్పు శనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి లింగప్ప మాట్లాడారు. మునుపెన్నడూ లేని విధంగా వైసిపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. 40 శాతం సబ్సిడీతో రైతులకు శనగ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎఒ శివశంకర్, వైసిపి నాయకులు రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎఒ, నాయకులు

బాధిత కుటుంబానికి తక్షణ సాయం

- రూ.10 వేలు అందజేసిన సర్పంచి భీమయ్య

ప్రజాశక్తి - మంత్రాలయం

మృతుడు కమలాకర్ కుటుంబానికి తక్షణ సహాయం కింద సర్పంచి తెల్లబండ్ల భీమయ్య రూ.10 వేలు శనివారం అందజేశారు. స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందిన వెల్డర్ కమలాకర్ శుక్రవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వెల్ఫేర్ అనిత, వాలంటీర్ పల్లవి చేతుల మీదుగా మృతుని భార్యకు తక్షణ సహాయం కింద రూ.10 వేలు అందించారు. మిగిలిన నగదును నామినీ ఖాతాలో జమ చేస్తామని సర్పంచి తెలిపారు. అంతకుముందు వైసిపి మండలాధ్యక్షులు జి.భీమిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జునలు కమలాకర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

తక్షణ సాయం అందిస్తున్న భీమయ్య

స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు ఆహ్వానం

- పిన్సిపల్ సి.చిన్నపు రెడ్డి

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సి.చిన్నపు రెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్‌కు పాలిసెట్-2023లో ఉత్తీర్ణులైన వారు, కానివారు, పదో తరగతి పాసైన వారు అక్టోబర్ 3న హాజరు కావాలని తెలిపారు. ఆలూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్, మెకానికల్ కోర్సు ఉందన్నారు. స్పాట్ అడ్మిషన్లకు హాజరయ్యే అభ్యర్థులు పదో తరగతి మార్కు లిస్టు (ఒరిజినల్), 4 నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్, టిసి, క్యాస్ట్, పాలిసెట్ ర్యాంక్ కార్డు, పాలిసెట్-2023 హాల్ టికెట్, ప్రాసెసింగ్ ఫీజుతో అక్టోబర్ 3న ఉదయం 10 గంటలకు కళాశాలలో హాజరుకావాలన్నారు. స్పాట్ అడ్మిషన్‌లో సీటు పొందిన అభ్యర్థులు రూ.7 వేలు ఫీజు అదేరోజు చెల్లించాలని తెలిపారు.

సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టులా..?

- ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-ఆలూరు

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించమంటే అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వానికి, పోలీసులకు సిగ్గుచేటని డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ విమర్శించారు. శనివారం ఆలూరులోని అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన చేపట్టారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు పోతురాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్, లక్ష్మీనారాయణ మాట్లాడారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని విజయవాడలో ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గు చేటన్నారు. సంక్షేమ హాస్టల్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించి, ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరారు. సొంత భవనాలు కేటాయించాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై పోలీసులు దాడి చేసి అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. అరెస్టు అయిన నాయకులను విడిచి పెట్టి, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు ధనుంజయ, అకిరా ఆనంద్, జగదీష్, ప్రవీణ్, ప్రేమ్, వంశీ, డివైఎఫ్ఐ నాయకులు విజయ్, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరసన చేపడుతున్న నాయకులు

బాధితునికి న్యాయం చేయాలి

- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది

ప్రజాశక్తి - ఆస్పరి

రోడ్డు ప్రమాదానికి గురైన బాధితునికి న్యాయం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది కోరారు. రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డ మాల వీరేష్‌కు న్యాయం చేయాలని మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని శంకర బండ బస్టాండ్ దగ్గర ఈనెల 23న ఆస్పరి గ్రామానికి చెందిన మాల వీరేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారని తెలిపారు. ఆదోనిలో కూలి పని చేసుకుని ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా శంకర బండ బస్టాండ్ సమీపంలో ఎద్దుల బండి ఢీకొని కాలు విరిగి పోయిం దన్నారు. ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకొని బాధితుని ఆదుకోవాలని కోరారు. డిప్యూటీ తహశీల్దార్ భీమేష్‌కు వినతిపత్రం అందజేశారు. మాల మహానాడు మండల కన్వీనర్ భరత్, హరికృష్ణ, భావమ్మ, రంగమ్మ, మహానంది, రంగన్న, రాజు, శివ, అన్నపూర్ణ పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

- విశ్వబ్రహ్మ హెల్త్ కేర్ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసులు

శ్రీనివాసులును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -పెద్దకడబూరు

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సొసైటీ అధ్యక్షులు, సామాజిక వైద్యుడు జాలవాడి శ్రీనివాసులు తెలిపారు. శనివారం మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విశ్వబ్రహ్మ హెల్త్ కేర్ సొసైటీ ఆధ్వర్యంలో 'విద్యార్థులకు చదువు - ఆరోగ్యం' పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం యువత ఆహార పదార్థాలు, చిరుతిండ్లు, ధూమపానం, మత్తు పదార్థాలు సేవించి, వ్యసనాలకు అలవాటు పడి రకరకాల జబ్బులకు లోనవుతున్నారని తెలిపారు. ఆరోగ్యం బాగు చేసుకునేందుకు ఆస్పతులు, వైద్యుల చుట్టూ తిరుగుతూ ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయని తెలిపారు. జాలవాడి నుంచి మొట్టమొదట కంబాలదిన్నె గ్రామంలో మెడికల్ ప్రాక్టీస్ చేస్తూ జీవనం సాగించినట్లు తెలిపారు. కంబాలదిన్నె పాఠశాల విద్యార్థుల కోసం రూ.25 వేల విలువ చేసే మైక్‌ను అందజేశారు. అనంతరం ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు.

బాబు కోసం మేము సైతం...

- టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు
- ఐమ్ విత్ సిబిఎన్ అక్షరమాలగా బైఠాయింపు

ప్రజాశక్తి - ఆదోని

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా 'బాబు కోసం మేము సైతమ'ంటూ ఆదోనిలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. తెలుగు యువత ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు 'ఐమ్ విత్ సిబిఎన్' అక్షరాల రూపంలో రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జీవితంలోనే ఘోరమైన తప్పు చేశారని, రాజకీయ సమాధికి పునాది వేసుకున్నారని తెలిపారు. బాబు విడుదలయ్యే వరకు పోరాటాలు ఆగవన్నారు. చంద్రబాబు అరెస్టు అక్రమమని, ఆయన కడిగిన ముత్యంలా బయటకొస్తారని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించిన చంద్రబాబును తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. టిడిపి కర్నూలు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, యువ నాయకులు మారుతి నాయుడు, సిద్దార్థ నాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, నాయకులు బుద్ధారెడ్డి, జయరామ్, వాల్మీకి తిమ్మప్ప, రంగస్వామి నాయుడు, లక్ష్మీనారాయణ, బసాపురం రామస్వామి, గోపాల్, సత్యన్న, ఆరేకల్ రామకృష్ణ, సలకలకొండ ప్రతాప్, శివప్ప, సబ్బు, సాదాపురం శేఖర్, మదిరే వీరేష్, చాగి, మల్లి, వీరేంద్ర పాల్గొన్నారు. అలాగే ఆదోని శ్రీనివాస భవన్ ప్రాంతంలో టిడిపి సీనియర్ నాయకులు సూరం భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, సౌదీ రావుఫ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్, కొడాలి నాని చిత్రపటాలను గాడిద, దున్నపోతుల మెడలో వేసి, నినాదాలు చేస్తూ ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న దీక్ష శనివారానికి 19వ రోజుకు చేరింది. నాయకులు ఫక్రుద్దీన్, సోమశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రామచంద్ర, మల్లికార్జున, శ్రీనివాసులు, మల్లేశ్వరప్ప, మద్దికెర రామకృష్ణ, హుస్సేన్, నారాయణపురం షాషావలీ, శీన, రామకృష్ణ, పకీరప్ప, రాముడు, మదిరె గోవింద, రమేష్, నాగరాజు, పరమేష్, తిమ్మప్ప, శేకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు. **మంత్రాలయం** రాఘవేంద్ర సర్కిల్‌లో టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రబాబు ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా తిక్కారెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ దీక్షకు సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్న కురువ కులస్తులకు టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు యువత జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి పన్నగ నాగశయనతో కలిసి వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. టిడిపి నాయకులు మల్లికార్జున రెడ్డి, అడివప్ప గౌడ్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అమర్‌నాథ్ రెడ్డి, మీడియా ఇన్‌ఛార్జీ విజయరామిరెడ్డి, హండే హనుమంతు, మేకల నరసింహ పాల్గొన్నారు. అలాగే స్థానిక ఎంటిఆర్ సర్కిల్‌లో శ్రీమఠం ప్రధాన ఆర్చి వద్ద 5 నిమిషాల పాటు వివిధ వాయిద్యాల ద్వారా మోత మోగించారు. తబల, చిన్న డోలు, పిల్లన గ్రోవి, గంటలు, చెంచాలతో, ప్లేట్ల శబ్దంతో పాటు ఢమరుకం శబ్దాలతో చంద్రబాబుకు మద్దతు తెలిపారు. టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, హండే హనుమంతు, అశోక్ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ విజయరామిరెడ్డి, ఎంపిటిసి నక్కి వెంకటేశ్, వనికె నాగరాజు, మారెప్ప, సన్నం రఘు, రామకృష్ణ, మేకల నరసింహ, పేతురు, శివ, సుధాకర్, ఏబు, కల్లుదేవకుంట నాయకులు రాగన్న పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)** పట్టణంలోని మైనార్టీ కాలనీలో ఉన్న 'దరూల్ ఉలూమ్ హన్ఫియా మదరసా'లో కేంద్ర మాజీ మంత్రి, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు వక్ఫ్ బోర్డ్ జిల్లా మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, ఆత్మ మండల మాజీ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్స్ ఉసేని, దర్జి మోషన్న, టిడిపి మండల నాయకులు కె.తిమ్మాపురం కురుమన్న, మాసుమానుదొడ్డి బోయ శ్రీనివాసులు, టిడిపి ముస్లిం, మైనార్టీ నాయకులు కెఎమ్‌డి.అబ్దుల్ జబ్బార్, మదిరే పీర్ బాష, గోరా బాష, మేటీ వలీ బాష, ఆఫ్గాన్ వలీ బాష, కడివెళ్ల బడేసాబ్, మహబూబ్ బాష, జోహార్ అబ్బాస్, హాజీ జుల్లా, ముత్వల్ సాబ్, ఆఫ్గా నవాజ్ పాల్గొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని సోమప్ప సర్కిల్‌లో 18వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అలాగే రాత్రి 7 నుంచి 7.05 గంటల వరకు సోమప్ప సర్కిల్‌లో విజిల్స్ ఊది మోత మోగించారు. టిడిపి నాయకులు పార్లపల్లి మల్లికార్జున, బనవాసి అయ్యాలప్ప, చిన్నపురం నాగరాజు, సోగునూరు రాఘవేంద్ర, బనవాసి అబ్రహాం, బనవాసి నరసింహులు పాల్గొన్నారు. **గోనెగండ్ల**లో టిడిపి నాయకులు విజిల్ ఊది శబ్దాలతో మోత మోగిస్తూ నిరసన తెలిపారు. టిడిపి కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వరరెడ్డి వర్గీయులు నజీర్ సాహెబ్, తిరుపతయ్య నాయుడు, బేతాళబడే సాహెబ్, ఎన్‌వి.రామాంజనేయులు, శ్రీధర్ నాయుడు, రంగస్వామి నాయుడు, రమేష్ నాయుడు, నూర్ అహ్మద్, ఆర్లబండ మిన్నెల్లా, అచ్చుగట్ల కొత్తింటి ఫక్రుద్దీన్, రాంపురం లాలు, మదీనా, ఎస్ఎన్.మహబూబ్ వలీ, కొండల షఫీ నిరసన చేపట్టారు. బస్టాండ్ వద్ద కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి వర్గీయులు ప్రభాకర నాయుడు, యూనుస్, మాజీ సర్పంచి రంగముని, చెన్నల రాయుడు, బాబు నాయుడు, దరగల మాబు, కౌలుట్లయ్య నాయుడు, అక్బర్ నిరసన తెలిపారు. **ఆలూరు** టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో ఆలూరు అంబేద్కర్ సర్కిల్‌లో డప్పులతో, పీక, విజిల్స్‌తో నిరసనగా చేపట్టారు. మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం మల్లికార్జున చౌదరి, నర్సప్ప, నారాయణ, భాస్కర్, సురేంద్ర, చంద్ర శేఖర్, ఎల్లప్ప, రాము, గోపాల్ పాల్గొన్నారు.

ఆదోనిలో మాట్లాడిన మీనాక్షి నాయుడు

గోనెగండ్లలో విజిల్స్ ఊదుతూ నిరసన తెలుపుతున్న నాయకులు

మంత్రాలయంలో విజిల్స్ ఊదుతున్న తిక్కారెడ్డి, నాయకులు

ఆలూరులో...

ఎమ్మిగనూరులో దీక్షలు నిర్వహిస్తున్న నాయకులు

ఆదోనిలో దున్నపోతు, గాడిదలతో ప్రదర్శన చేపడుతున్న నాయకులు

తాళం వేసిన ఇంట్లో చోరీ

ప్రజాశక్తి - కోసిగి

చోరీ జరిగిన ఇల్లు

తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన సంఘటన కోసిగిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. గీతా మందిరం సమీపంలో ఉన్న గట్టు వెంకటేష్ ఇంట్లోకి దొంగలు చొరబడి బీరువాలు పగులగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. బాధితుడు వెంకటేష్ ఈ నెల 27న ఇంటికి తాళాలు వేసి కుటుంబంతో సహా షిరిడీకి వెళ్లారు. ఇది పసిగట్టిన దొంగలు ఇంటి వెనుక వైపు నుంచి ఇంట్లోకి చొరబడి రంపంతో తలుపుల తాళాలు కోసి దొంగతనానికి పాల్పడ్డారు. పక్కింటి వారి సమాచారంతో పోలీసులు దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించారు. ఇంటి యజమాని షిరిడి నుంచి తిరిగి వచ్చాక దొంగలు ఏమేమి దోచుకెళ్లారో తెలిసే అవకాశం ఉంది. ఇంటి యజమాని షిరిడి నుంచి కోసిగికి తిరిగి వచ్చే వరకు ఇంటికి తాళాలు వేసుకొని పోలీసుల వద్ద ఉంచుకున్నారు. పోలీసులు రాత్రి సమయంలో గస్తీ పెంచాలని శనివారం గ్రామస్తులు కోరారు.

IN THE COURT OF THE IInd ADDITIONAL DISTRICT JUDGE: KURNOOL AT ADONI
I.A.No.42/2021 in I.A. No.108/2013.
O.S No.8/2008
Between:
Kowdiki Mallikarjunappa ... Petitioner
-V/S-
Kowdiki Beerappa and others ...Respondents
To,
1. Kowdiki Beerappa son of late K.Rogappa,hindu, Aged about 50 years, cultivator, Virupapuram (v).
2. Kowdiki Gopalappa son of late K.Rogappa, Hindu, aged 46 Years, cultivator, Virupapuram village.
3. Asundi Lakshmi Devi wife of Rarna Krishnappa, Hindu, Aged 38 years, cultivator, Amruthapuram village.
4. Asundi Rama Krishnappa, son of Lingapopa, Hindu, Aged 44 years, cultivator, Amruthapuram (v).
5. Gulyam primary Agricultural co-operative credit Society Ltd., Alur.
The petitioner has filed I.A.No.42/2021 to condone the delay in filing the restoration i.e, I.A.No 102/2013 against you and the same is posted to 04-10-2023 for your appearence. You are hereby directed to appear in person or through Pleader on the aforesaid date at 10.30 A.M failing which your will be made set exparte.
Sd/- G.V.Desai
Advocate for Petitioner

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నందమూరి బాలకృష్ణ

దారి దోపిడీ...

- గుంతల రోడ్డుపై నెమ్మదిగా వెళ్లే వాహనాలే టార్గెట్
- మహానంది భక్తుల బ్యాగులు చోరీ..
- చెరువులు, కుంటలను తలపిస్తున్న రహదారి
- పట్టించుకోని అధికారులు, పాలకులు

గుంతలు పడి కుంటలను

ప్రజాశక్తి - మహానంది

'దారి దోపిడీ... ఈ పదం వినగానే మనకు పూర్వ కాలం ఎద్దుల బండ్లపై, పల్లకీలపై ప్రయాణాలు చేసే వారిని లక్ష్యంగా చేసుకుని దొంగలు దోపిడీ చేసేవారని అనుకుంటాం.. కానీ ప్రస్తుతం అదే సీన్ ఇప్పుడు మహానందికి వెళ్లే రహదారిలో భక్తులపై దారి దోపిడీ దొంగలు చెలరేగిపోతున్నారు.. గుంతలు పడిన రహదారిని అసరాగా చేసుకుని నెమ్మదిగా వెళ్లే భక్తుల వాహనాలపై ఉన్న బ్యాగులను పరిగెత్తుకుని వచ్చి వాటిని ఎత్తుకెళ్తున్నారు.. భక్తులు గమనించే లోపు దొంగలు పొలాల్లో వెళుండడంతో చేసేదేమీ లేక అలాగే వెళ్లిపోతున్నారు... మరికొందరు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నారు..

దక్షిణ భారతదేశంలోనే సుప్రసిద్ధ శైవక్షేత్రం మహానంది. ఈ క్షేత్రానికి రాష్ట్ర నలుమూలల నుంచే కాక తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు నుంచి భక్తులు అధికంగా స్వామివారి దర్శనం చేసుకోవడానికి వస్తుంటారు. స్వామి అమ్మవార్ల దర్శనాలతో పాటు ప్రత్యేకంగా భక్తులను ఆకర్షించేవి కోనేరులు ఇక్కడ ఉన్నాయి. మహానంది-బోయలకుంట్ల రహదారి గుండా మహానంది చేరుకోవటానికి 8 కిలోమీటర్ల రహదారి ఉంది. గత ప్రభుత్వం ఐదు కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించింది. ఎంసి ఫారం గ్రామం నుండి మహానంది పుణ్యక్షేత్రం వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర రహదారి వదిలేశారు. ఈ మూడు కిలోమీటర్ల దారి మొత్తం అడుగుకో గుంత పడి అధ్వాన్నంగా మారింది. గుంతలు పడిన రోడ్డునే అదనుగా మార్చుకుని కొందరు దుండగులు గత మూడు రోజుల నుండి బోయకుంట్ల నుంచి మహానందికి వచ్చే యాత్రికుల వాహనాలనే టార్గెట్‌గా చేసుకొని దోపిడీలకు పాల్పడుతున్నారు. బుధవారం రాత్రి ఒక టెంపో ట్రావెలర్ వాహనం నుండి ఒక బ్యాగును చోరీ చేశారు. అలాగే రెండు తుఫాన్ వెహికల్స్ నుండి రెండు బ్యాగులను దొంగిలించారు. శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో తమిళనాడుకు చెందిన భక్తుల టెంపో ట్రావెలర్‌ను అడ్డగించి ఏడు బ్యాగులను ఎత్తుకెళ్లారు. మూడు కిలోమీటర్ల దారి ప్రయాణం సుమారు గంట సమయం పైనే పడుతుంది. మండలంలో గత రాత్రి కురిసిన వర్షానికి ఈ గుంతలలో నీరు చేరి రహదారులు చెరువుల్లా దర్శనమిస్తున్నాయి. కొత్తగా క్షేత్రానికి వచ్చే వాహనదారులకు చెరువుల్లా కనిపిస్తున్న రహదారులను చూసి దారి తప్పి అడవులలోకి వెళ్ళామా అనే గందరగోళంలో పడుతున్నారు. ఈ రహదారి గుండా క్షేత్రానికి వచ్చిన భక్తులు చాలా పర్యాయాలు వారి వాహనాలు గుంతలలో ఇరుక్కొని రిపేర్లు వచ్చిన పరిస్థితులు కూడా చాలా ఉన్నాయి. రహదారుల పరిస్థితిపై గత నాలుగు సంవత్సరాలుగా చాలా పర్యాయాలు పత్రికల్లో కథనాలు వచ్చినా పాలకులలో, నాయకులలో చలనం రావడం లేదు. వాహనదారుడు గుంతల్లో అతి నిదానంగా వాహనం నడుపుతుండడంతో దొంగలుగా తమ పనిని సులువుగా పూర్తి చేసేస్తున్నారు. మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులే కాకుండా మండలంలో ముఖ్య పంట అయిన అరటి ఎగుమతి చేయాలంటే ఈ రోడ్డు గుండా లారీలు, టర్బోలు, జీపులు తిరగాల్సి ఉంటుంది. ఆ వాహనదారుల కష్టాలు వర్ణనాతీతం. మహానంది పుణ్యక్షేత్రానికి కోట్లలో ఆదాయం ఉన్న క్షేత్రానికి వచ్చే భక్తులకు కనీస వసతులలో ముఖ్యమైన రహదారులను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి శాశ్వత పరిష్కారం చేపట్టాలని, దొంగతనాల నుండి కాపాడాలని భక్తులు, స్థానిక ప్రజలు, రైతులు కోరుతున్నారు.

జగన్ పాలనంతా దోపిడే..

- ప్రజల దృష్టి మరల్చడానికే ఈ నాటకాలు
- హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్రంలో సిఎం జగన్ మోహన్ రెడ్డి పాలన అంతా దోపిడేనని, పాలనపైన వస్తున్న వ్యతిరేకత నుండి ప్రజల దృష్టిని మరలించడానికే అరెస్టు నాటకాలు ఆడుతున్నారని హిందూపురం ఎమ్మెల్యే, టిడిపి నాయకులు నందమూరి బాలకృష్ణ ఆరోపించారు. శనివారం నంద్యాలలోని ఆర్‌కె ఫంక్షన్ హాల్లో జరిగిన పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫైబర్ గ్రిడ్‌లో 2 వేల కోట్లు అవినీతి జరిగిందని నారా లోకేష్‌ను రిమాండ్‌లో చేర్చాలనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఫైబర్ గ్రిడ్ ద్వారా ప్రతి పల్లెకు, ప్రతి ఇంటికి ఫైబర్ కనెక్షన్ చాలా తక్కువకు ఇచ్చామనికి, వైసిపి వారికి దమ్ముంటే ఇంతకంటే తక్కువకు ఇవ్వాలని సవాల్ విసిరారు. అనవసరంగా చంద్రబాబు నాయుడుని జైల్లో పెట్టాలనే లక్ష్యంతోనే స్కిల్ డెవలప్మెంట్ కేసు పెట్టారని అన్నారు. ఇంతవరకు ఒక ఆధారాన్ని కూడా సేకరించలేకపోయారని తెలిపారు. ఇలాంటి కేసులకు భయపడబోమని, ధైర్యంగా ఎదుర్కొంటామని చెప్పారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అనేకమందికి ఉద్యోగాలు తెలుగుదేశం ప్రభుత్వం అప్పట్లో కల్పించిందని పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ దురుద్దేశంతోనే టిడిపికి, చంద్రబాబు నాయుడుకు వస్తున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేకనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి కేసులు పెట్టారన్నారు. గతంలోనే సుప్రీంకోర్టు, హైకోర్టులలో జడ్జిమెంట్లు వచ్చాయని, అప్పట్లోనే ఇంత మందికి ఉద్యోగాలు వచ్చాయి కావున అవినీతి ఎలా జరుగుతుందని హైకోర్టులో ప్రశ్నించినట్లు ఆయన గుర్తు చేశారు. ఇన్నర్ రింగ్ రోడ్‌లో కూడా ఇలాంటి ఎలాంటి అవకతవకలు జరగలేదని అప్పట్లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చెప్పారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కేవలం కక్ష సాధింపు చర్యలో భాగాంగానే జగన్ రెడ్డి ప్రజా సంక్షేమాన్ని మరిచి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

జగనన్న ఆరోగ్య సురక్షను

సద్వినియోగం చేసుకోండి

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్
- జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు ప్రారంభం - నందికొట్కూరులో పరిశీలించిన కలెక్టర్

పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జీలాని సామూన్ తెలిపారు. శనివారం నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల నందు నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏర్పాట్లు చక్కగా ఉన్నాయన్నారు. ప్రజల సంరక్షణ కోసం 45 రోజుల పాటు ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కిషోర్, తహసిల్దార్ రాజశేఖర్ బాబు, వైద్య అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వైద్య సేవలను స్వయంగా ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంతలా ప్రజారోగ్యం గురించి ఆలోచించి సేవలందించిన దాఖలాలు లేవన్నారు. ఒకవైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధిని చేస్తూ ప్రజలకు అడుగడుగునా జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, చాగలమర్రి ఎంపిపి వీరభద్రుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాదం మరియమ్మ, వైసిపి పట్టణ కన్వీనర్ గోపవరం నర్సింహా రెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, బద్రి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **అవుకు** : జగనన్న సురక్ష రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అని జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి అన్నారు. మండలంలోని సంఘపట్నం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వైద్యులు కామేశ్వరరావు, జయ చంద్రారెడ్డి, **మిగతా 6వ పేజీలో...**

జిపిఎస్ పట్ల వ్యతిరేకత

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేస్తూ తీసుకొచ్చిన బిల్లుపై సర్వత్రా వ్యతిరేకత కొనసాగుతోంది. ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు ఆదేశాలనుసారం ఆర్థిక సంస్కరణల అమల్లో భాగంగా గతంలో 2004 లో ఎన్డీఏ ప్రభుత్వం పిఎఫ్ఆర్‌డిఏ బిల్లును తీసుకువచ్చింది. ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీంను రద్దు చేసి సిపిఎస్ విధానాన్ని తెరమీదకి తీసుకువచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని అమలు చేస్తూ ఆమోదం తెలిపారు. అయితే రాష్ట్రంలో గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సిపిఎస్ విధానం రద్దు పట్ల ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేసిన జగన్మోహన్ రెడ్డి ఈ విధానాన్ని రద్దు చేసి ఒపిఎస్ విధానాన్ని అమలు చేస్తామని హామీని ఇచ్చారు. ఈ హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం దృష్టి సారించకుండా నాలుగున్నర సంవత్సరాల పాటు మంత్రుల కమిటీ పేరుతో కాలయాపన చేసింది. ఇప్పుడు సిపిఎస్ స్థానంలో జిపిఎస్ అమలు చేస్తామని ప్రకటిస్తూ అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లును మూడు సంవత్సరాలలోపు సవరణ వేసుకునేందుకు అవకాశం కల్పించి అనంతరం ఆ తర్వాత పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు పూనుకున్నారు. ఉద్యోగులకు సంబంధించిన మూల వేతనంలో 10 శాతం నేరుగా తీసుకుని వాటిని షేర్ మార్కెట్లలో పెడతారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద 10 శాతం మాత్రం చెల్లించదు. ప్రభుత్వం చెబుతున్నట్లుగా జిపిఎస్ విధానం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ కాదని ఉద్యోగ ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులు విరమణ చెందిన అనంతరం పెన్షన్ వస్తుందో లేదో కూడా గ్యారెంటీ ఇవ్వలేని ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముక్తకంఠంతో అమలు చేసేందుకు పూనుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిపిఎస్ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ గత రెండు రోజులుగా అనేక ప్రాంతాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు జిపిఎస్ బిల్లు పత్రాల దగ్ధం చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

నిరుద్యోగం, విద్యా రంగ సమస్యలపై...

నిరుద్యోగం, విద్యా రంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ గేట్లు ఎక్కి లోపలికి వెళ్లేందుకు యత్నించారు. వారిని పోలీసులు నిలువరించడంతో పోలీసులకు, ఎస్ఎఫ్ఐ నాయకులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. చివరికి అధికారులు వచ్చి వినతి పత్రం స్వీకరించారు.

ప్రాజెక్టులలోకి చేరని నీరు..

జిల్లాలోని ప్రాజెక్టులలోకి వరద నీరు వచ్చి చేరడం లేదు. ఎగువన వర్షాలు కురవకపోవడంతో శ్రీశైలం జలాశయానికి చుక్క నీరు కూడా రావడం లేదు. అలాగే తుంగభద్ర జలాశయానికి కూడా ఎగువ నుండి నీరు రావడం లేదు.

నంద్యాల ఆణిముత్యం రాజేశ్వరికి ఘన స్వాగతం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఇంగ్లీష్ మీడియం చదువులు వద్దన్నారు, నేడు అదే ఇంగ్లీష్ మీడియం చదువులు చదివిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అమెరికా దేశంలో గర్వంగా పర్యటించి రాష్ట్ర ఖ్యాతిని చాటి చెప్పిన నంద్యాల ఆణిముత్యం రాజేశ్వరికి పలువురు ఘన స్వాగతం పలికారు. శనివారం నంద్యాలకు వచ్చిన రాజేశ్వరికి తల్లిదండ్రులతోపాటు పలువురు వైసిపి నాయకులు తదితరులు స్వాగతం పలికారు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అమెరికా వెళ్లి వచ్చిన విద్యార్థిని రాజేశ్వరిని, వారి తల్లిదండ్రులను అభినందించారు.

విద్యార్థిని రాజేశ్వరికి స్వాగతం పలుకుతున్న పలువురు

ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె పట్టణంలోని తెలుగు పేట ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడుగా పని చేసి ఇటీవలనే ప్రమోషన్ పొందిన ఏవి సత్యనారాయణ శర్మను హెచ్‌ఎం ఎన్. ప్రతాప్, కస్బా ప్రాథమిక హెచ్‌ఎం వై.సుంకన్న ఆధ్వర్యంలో ఎంఇఒ స్వరూప, ఉపాధ్యాయులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ 2017 బదిలీలలో తెలుగు పేటకు లక్ష్మణమూర్తి, కృష్ణయ్య, సత్యనారాయణ శర్మ వచ్చారని, వారు పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. 80 మంది విద్యార్థుల సంఖ్య వీరి కృషితో 240కి పెరిగిందని అభినందించారు. జూనియర్ ఉపాధ్యాయులు సీనియర్ ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని విధులు నిర్వర్తించాలని సూచించారు. హెచ్‌ఎంలు మాట్లాడుతూ తమ పాఠశాలలో విధులు నిర్వర్తించి ప్రమోషన్‌పై వెళ్లిన ఏవి సత్యనారాయణ శర్మ అంకితభావంతో పని చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సిఆర్పి శివరామ మద్దిలేటి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ లక్ష్మణమూర్తి, సీనియర్ ఉపాధ్యాయులు సత్య ప్రకాశం, కృష్ణయ్య, నాగరాజు, పుష్పలత, షరీఫ్, అబ్దుల్ ఖలీం, అబ్దుల్లా, సత్యనారాయణ రెడ్డి, వాలంటరీ మాధవి తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత.. రైతుల అవస్థలు

- బ్లాక్ మార్కెట్లో బస్తా రూ.350
- వేరొక బస్తా కొంటేనే యూరియా ఇస్తామంటున్న వ్యాపారులు

ప్రజాశక్తి - అవుకు

ఎన్నో రోజులుగా వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులకు వర్షం కొద్దికొద్దిగా పడుతుండడంతో రైతులు విత్తనాలు వేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. మరోవైపు బోర్లు, బావుల కింద వరి పంటను సాగు చేస్తుండడంతో రైతులు యూరియాను వేసేందుకు సిద్ధమవుతున్నారు. అయితే యూరియా కొరత కారణంగా రైతులు అవస్థలు పడుతున్నారు. బస్తా రూ.250, రూ.260 ఉన్న యూరియాను బ్లాక్ మార్కెట్లో రూ.320 నుంచి రూ.350 వరకు విక్రయిస్తున్నారు. అది కూడా ఒక బస్తా యూరియా కావాలంటే వేరొక రకమైన ఎరువును కొంటేనే ఇస్తామని వ్యాపారులు హుకూం జారీ చేస్తుండటంతో రైతులు గత్యంతరం లేక వేరే ఎరువు బస్తాను కూడా కొనాల్సి వస్తోంది. కొందరు వ్యాపారులు యూరియా స్టాక్ ఉన్నా లేదంటూ చెప్తుండడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు యూరియా కొరత లేకుండా చూడాలని మండల రైతులు కోరుతున్నారు.

తిరుగులేని ఫలితాలతో

ఎస్‌డిఆర్ ఆకాంక్ష విద్యార్థుల ప్రభంజనం

- నీట్-2023 ఫలితాల్లో 25 మెడికల్ సీట్లు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నీట్-2023 ఫలితాల్లో 25 మెడికల్ సీట్లు సాధించిన ఎస్‌డిఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజీ విద్యార్థులు పలు మెడికల్ కళాశాలల్లో అడ్మిషన్ పొందడం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం ప్రకటించింది. శనివారం వివిధ కళాశాలల్లో సీట్లు సాధించిన విద్యార్థులను ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డితో పాటు కళాశాల చైర్మన్ ఎస్.కొండా రెడ్డిలు అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. ఇలాంటి అద్భుతమైన ఫలితాలను ప్రతి సంవత్సరం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. కళాశాల చైర్మన్ మాట్లాడుతూ గడిచిన 3 సంవత్సరాలలో మొత్తం 61 మెడికల్ సీట్లు సాధించి చరిత్ర తిరగరాసినట్లు తెలిపారు. తమ విద్యార్థులు వి.శివ తరుణ్, పి.మణిదీప్ కుమార్ రెడ్డి, కె.పల్లవి, కె.విజయ్, స్రవంతి రాజ్, విష్ణు, అమృత, సంతోష్ రాజ్, ఆర్.తులసి, జి.రఘురామ్, ఎన్.గురు కళ్యాణి, కె.అమృత, ఎస్.దావూద్ హుస్సేన్, వై.సూర్య తేజ, సి.నిత్యనంద, సాయి కుమార్, నాగ మహేశ్వరీ, ఏ.కావ్య, షేక్.ఫరెహీన్, కె.ఉదయ్ కుమార్, గురు భవిత్, సంజయ్ ఖాన్, కె.వినూత్న, అంజూమ్, ఆశ్రత, షారోన్ తదితరులు సీట్లు సాధించారాని తెలిపారు. ఇందుకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు. సీట్లు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఈ ఫలితాలు రావడానికి కారణం తమకు బోధించిన అధ్యాపకులు, అధ్యాపకేతర బృందమని తెలిపారు. అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఎంపీ పోచా, కళాశాల చైర్మన్ కొండా రెడ్డి

మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులతో ఎంపీ పోచా, చైర్మన్ కొండారెడ్డి

సజ్జల వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు

ప్రజాశక్తి - నంద్యాల

ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, లేకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని, వైసిపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు హెచ్చరించారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఐ బాధ్యతాయుత ప్రతిపక్ష పార్టీగా కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తుందని, ప్రజల కోసం నిరంతరం ఉద్యమిస్తుందని అన్నారు. సజ్జల కమ్యూనిస్టులు టిడిపికి అమ్ముడు పోయారనడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. కమ్యూనిస్టులను కొనగలిగే సత్తా ఈ భూమి మీద ఎవరికీ లేదన్నారు. మోడీ చెప్పినప్పుడల్లా వైసిపి ఎంపీలు చెయ్యి ఎత్తెందుకు ఎంత ప్యాకేజీ తీసుకున్నారో తెలపాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కలిసి వచ్చే పార్టీలతో ప్రజా పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు బేఖాతరు

- పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- రెవెన్యూ, ఎండోమెంట్ శాఖ అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు
- ఆలమూరు మఠం వీరబ్రహ్మం 5వ పీఠాధిపతి అశోక్ కుమార్

ప్రజాశక్తి - రుద్రవరం

సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలను సైతం తుంగలో తొక్కి నిబంధనలకు విరుద్ధంగా రెవిన్యూ రికార్డుల ఆన్లైన్‌లో గత రుద్రవరం తహశీల్దార్ మార్పులు చేసి తనకు అన్యాయం చేశారని ఆలమూరు గ్రామ మఠం వీరబ్రహ్మం 5వ పీఠాధిపతి అశోక్ కుమార్ (జగదేవ్ స్వామి) ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం రెవెన్యూ, ఎండోమెంట్ శాఖ అధికారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రుద్రవరం మండలం ఆలమూరు, నరసాపురం గ్రామాలలోని తమ పూర్వీకులు మఠం శేషయ్య కుమారుడు వీరబ్రహ్మం, మఠం వీరబ్రహ్మం వీరి నుండి తమకు భూములు సంక్రమించాయని, దీనికి సంబంధించిన 1940 సంవత్సరం నుండి కట్టిన పన్ను రసీదులు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆర్ఒఆర్ రికార్డులు, అడంగల్ మాన్యువల్, ఇసిలు తదితర రికార్డులలో మా పూర్వీకుల పేర్లు పొందుపరిచి ఉన్నాయని చెప్పారు. ఆ భూములలో ఇప్పటివరకు కూడా సాగులో తామే ఉన్నామన్నారు. ఆలమూరు గ్రామంలో తమ పూర్వీకులు నిర్మించిన మఠం వీరబ్రహ్మం ఆస్తిగా భావించి సొంత ఖర్చులతో ధూప దీప నైవేద్యాలతో స్వామివారికి అర్పిస్తూ వస్తున్నామని చెప్పారు. రెవిన్యూ అధికారుల తప్పిదాల వల్ల ఆలమూరు గ్రామంలో ఉన్న మఠం వీరబ్రహ్మం కడప జిల్లాలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం మా ఆధీనంలో ఉందని మాకు నోటీసులు ఇచ్చారని, ఈ విషయమై ఎపి హైకోర్టు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా పర్మినెంట్ ఇంజక్షన్ ఆర్డర్ మంజూరు చేసిందని చెప్పారు. జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి కడప జిల్లాలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం కంది మల్లయ్య పల్లె వారికి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను ఖాతారు చేయకుండా అప్పటి రుద్రవరం తాసిల్దార్ మల్లికార్జున ఆన్లైన్ రికార్డులను తారుమారు చేసి వీరబ్రహ్మం మఠం పేరున రికార్డులను జతపరచి జిల్లా ఎండోమెంట్ శాఖకు పంపించి తమకు అన్యాయం చేశారన్నారు. వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

మాట్లాడుతున్న మఠం 5వ పీఠాధిపతి అశోక్ కుమార్

మాట్లాడుతున్న పిడి వెంకటసుబ్బయ్య

గడువులోగా నిర్మాణాలు ప్రారంభించండి

- గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటసుబ్బయ్య

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : నిర్ణీత గడువులోగా లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకునేలా వారికి అవగాహన కల్పించాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటసుబ్బయ్య ఏఈలకు, వర్క్ ఇన్స్పెక్టర్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. శనివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ భవనంలో నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవోలు, హౌసింగ్ ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు నిర్మించుకున్న గృహాలు ఏ ఏ స్టేజిలలో ఉన్నాయో పరిశీలించాలన్నారు. పూర్తయిన వాటి ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలన్నారు. మరుగుదొడ్లు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద నిర్మించనున్న ఇంకుడు గుంతలు ఎంతవరకు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏఈలతో పిడి వెంకటసుబ్బయ్య, ఈఈ వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. నియోజకవర్గంలో నూతన గృహ నిర్మాణాల కోసం ఆళ్లగడ్డ మున్సిపాలిటీని కలుపుకొని 3600 ఇండ్ల నిర్మాణాలకు ఏఈలు ప్రతిపాదనలు పంపించారన్నారు. ఇప్పటి వరకు లబ్ధిదారులు నిర్మాణాలను ప్రారంభించుకోకపోతే వాటిని రద్దు పరచి, మళ్లీ నూతన లిస్టులో మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ డిఈ నాగరాజు, ఏఈలు రమణారెడ్డి, నరసింహారావు, షఫీ, బ్రహ్మం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మానవ మృగాలను ఉరి తీయాలి

- ఎస్ఎఫ్ఐ, సిఐటియు

ప్రజాశక్తి - పాణ్యం

చిత్తూరు జిల్లా పెనుమలూరుకి చెందిన భవ్యశ్రీని హత్య చేసిన మానవ మృగాలను ఉరి తీయాలని ఎస్ఎఫ్ఐ, సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పాణ్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు మౌనం పాటించి నివాళి అర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బత్తిని ప్రతాప్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థిని కొంతమంది నాలుగు రోజులపాటు నరకం చూపించి హత్య చేయడం దారుణమన్నారు. సమాజంలో ఇటువంటి సంఘటనలు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

ఆళ్లగడ్డ : ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న కమిషనర్

సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

బండి ఆత్మకూర్: వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, సర్పంచ్

5వ పేజీ తరువాయి... యమునా, హెల్త్ సూపర్వైజర్లు ఆరోగ్య వైద్య సిబ్బంది, వెలుగు ఏపీఎం గోపాల్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శివమ్మ తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం :** మండల పరిధిలోని ముత్తలూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం విజయవంతము యింది. ఎంపిడిఓ మధుసూదనరెడ్డి, ఆలమూరు పిహెచ్సి వైద్యాధికారి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో స్పెషలిస్ట్ వైద్యాధికారులు వివేకానందరెడ్డి ఎండి జనరల్, కల్పన స్త్రీ వ్యాధి నిపుణులు శ్రావణి వైద్య పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. నంద్యాల డిఎల్డిఓ శ్రీనివాసులు, టిబిపి ఎస్ఈ రామకృష్ణారెడ్డి వైద్య శిబిరాన్ని సందర్శించారు. పంచాయతీ కార్యదర్శులు పాములేటి, ఓబులేసు, శివకృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుశీల, లక్ష్మీదేవి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి నడుము కట్టిందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైద్య పరీక్షలను పరిశీలించారు. అనంతరం వృద్ధులకు ఉచిత కళ్ళద్దాలను అందజేశారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఉపయోగించుకుని ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి, ఎంపీడీఓ శివరామయ్య, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ శంకరుడు, డాక్టర్ ఫెరోజ్, డాక్టర్లు ఓ లత, కళ్యాణి, గ్రామ సర్పంచ్ తుర్నూయి భారత, గ్రామ ఎంపీటీసీ వెంకట లక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ వెంకటయ్య, గ్రామ వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **డోన్:** జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పేర్కొన్నారు. డోన్ పట్టణంలోని ఒకటో సచివాలయం నుంచి ఎనిమిదవ సచివాలయం వరకు పట్టణంలోని బీసీ హాస్టల్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆరోగ్య సురక్షతో రోగులను గుర్తించి వైద్యం చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్లు కోట్రికే హరికిషన్, జాకీర్ హుస్సేన్,కౌన్సిలర్లు దినేష్ గౌడ్,కటిక వేణు, మౌలాలి, ఫాతిమాబీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కురుకుంద హరి, నాయకులు జనార్దన్, వంశీకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం: జెడ్పిటిసి జ్యోతి రామలింగేశ్వర రెడ్డి

పాములపాడు : రాష్ట్రంలో ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని పాములపాడు జడ్పిటిసి జ్యోతి రామలింగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని తుమ్మలూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీడీవో గోపీకృష్ణ, తహశీల్దార్ రత్న రాధిక, మండల వైద్య అధికారిని నాగలక్ష్మి దేవిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథి లుగా జడ్పిటిసి జ్యోతి రామలింగేశ్వర రెడ్డి హాజరైయ్యారు. ఈసందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందరికి నాణ్యమైన వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. ఎంపీడీవో గోపీకృష్ణ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ఆరోగ్య క్యాంపు కార్యక్రమానికి వచ్చిన స్పెషలిస్ట్ డాక్టర్లు అవ్వతాతలకు కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలను పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఆపరే షన్లకు వైద్యశాలకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్ రఘురాం, డిప్యూటీ డిఎంహెచ్ఓ కాంతారావు నాయక్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. బిపి, హెచ్‌బి, షుగర్, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, గళ్ళ నమూనాల సేకరణ చేశారు. గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులిచ్చి సలహాలు సూచనలు చేశారు. సర్జరీ అవసరమైన వాటికి వైద్యశాలకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనమాల వరప్రసాద్, వైసిపి మండల అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి, ఈ.ఓ.ఆర్.డి జి. శ్రీనివాసన్ నాయుడు, డాక్టర్ మౌనిక, చిన్నపిల్లల డాక్టర్ పెవిన్ బవసాన్, స్త్రీ వ్యాధి నిపుణులు ప్రణవ్య, ఆప్తాల్మిక్ ఆఫీసర్ షేక్షావలి, సిహెచ్ఓ అన్నమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లికార్జున, సూపర్వైజర్లు మద్దయ్య, ఆనందమ్మ, రవికుమార్, పంచాయతీ కార్యదర్శి పుల్లయ్య పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్:** మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, ఏ కోడూరు సర్పంచ్ జ్ఞానాభరణం ఏ కోడూరు గ్రామంలో జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. రాష్ట్ర నోడల్ అధికారి రామనాథం నంద్యాల జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ వెంకట రమణ ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించారు. **కొత్తపల్లి :** గ్రామీణ ప్రజలకు మెరుగైన ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టిందని జెడ్పిటిసి సభ్యుడు సోమల సుధాకర్ రెడ్డి, ఎంపీపీ కుసుమలత అన్నారు. శనివారం మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఎంపీడీవో మేరీ అధ్యక్షతన, సర్పంచ్ శోభ లత ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమాన్ని తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ సందర్శించి ప్రజా ప్రతినిధులు, వైయస్సార్సీపి నాయకులతో కలిసి జగనన్న కంటి వైద్య శిబిరంలో అవసరమైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. **ప్యాపిలి :** మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను జెడ్పిటిసి బోరెడ్డి శ్రీ రామరెడ్డి, సర్పంచి లక్ష్మీదేవి, వ్యవసాయ సలహా మండల చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణ మూర్తి, భువనేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష 45 రోజుల పాటు నిర్వహించనున్నారని తెలిపారు. ఎంపీడీవో ఫజల్ రెహమా న్, ఇఒఆర్‌డి బాలకృష్ణ, డీటీ మారుతీ, ఈవో శివకుమార్, వైద్యాధికారులు వాణిశ్రీ, ఇంతియాజ్ ఖాన్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష ఉద్దేశించి మాట్లాడుతున్న జెడ్పిటిసి జ్యోతి రామలింగేశ్వర రెడ్డి

వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయాన్ని ఎవరూ ఆపలేరు : బిసి

ఊది ప్లేట్లు కొడుతూ నిరసన తెలిపిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - బనగానపల్లె

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని వైసిపి నాయకులు ఆపలేరని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మోత మోగిద్దాం కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పీకలు ఊదుతూ, ప్లేట్లతో శబ్దం చేస్తూ నిరసనను తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బిసి రామనాథరెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, తెలుగు యువత నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, కాపులపల్లె సర్పంచ్ తులసి రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఖాసిం బాబు, మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రాయలసీమ సలాం, యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి, నాయకులు లాయర్ నాగేంద్ర రెడ్డి, అల్తా హుస్సేన్, టిప్ టాప్ కలాం, ఖాదర్ బాషా, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ ఇంటి ముందు మాజీ జెడ్పిటిసి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి చాంద్ భాషా, ఇతరుల నాయకులు ఆధ్వర్యంలో చంద్రబాబుకి మద్దతుగా శబ్దాలు చేస్తూ మోత మోగించారు. సిరివెళ్లలో కూడా యామ గుర్రప్ప ఆధ్వర్యంలో సెంటర్లో విజిల్ వేస్తూ, శబ్దాలు చేస్తూ నిరసన తెలిపారు. అహోబిలంలో గూడూరు సంజీవరాయుడు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనాల హారన్‌లు కొడుతూ వినూత్న నిరసన తెలిపారు. వీరభద్రుడు, గంగాధర్, నరేష్, ప్రసాద్, సురేష్, సుధాకర్ రెడ్డి, బాలాచారి, రాంబాబు, నవీన్, బద్రి రమణ పాల్గొన్నారు.

నంద్యాల కలెక్టరేట్ : స్థానిక గాంధీ చౌక్ నందు గట్టిగా శబ్దం చేసి నిరసనను తెలిపారు. ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణంలోని టిడిపి కార్యాలయం సమీపంలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసీం బాబు ఆధ్వర్యంలో దూదేకుల సంఘం నాయకులు యాగంటి పల్లె తపాల పెద్ద దస్తగిరి, అవుకు తిక్కన్న, బెలూం హమ్మద్, పలుకూరు చిన్న హుసేని, చెర్లో కొత్తూరు బాబయ్య, మౌలాలి, షఫీ, హుస్సేన్ వలితోపాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. సాయంత్రం దీక్షలో కూర్చున్న వారికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరా నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. కార్యక్రమంలో పట్టణ ఉప సర్పంచి బురానుద్దీన్, టిడిపి మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు అల్తాఫ్ హుస్సేన్, లాయర్ నాగేంద్ర రెడ్డి, ఖాదర్ బాషా, హమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల రూరల్ :** చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 18వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో కానాల గ్రామ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీక్షలను మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ధీక్షలో కూర్చున్నవారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. స్టేట్ మహిళ వైస్ ప్రెసిడెంట్ జన్సీ యాదవ్, నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ, కర్నూల్ పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు షైక్ ముంతాజ్, నంద్యాల మండల కన్వీనర్ గురునాథ్ రెడ్డి, మాజీ సర్పంచి నరేంద్ర రెడ్డి, తెలుగుయువత అధ్యక్షుడు జగదీష్, పిడతల విశ్వనాథ్ రెడ్డి, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా చంద్రబాబుకు మద్దతుగా శనివారం టిడిపి నాయకులు మోత మోగించారు. స్థానిక పాత బస్టాండ్ లో మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్అన్సర్ బాష ఆధ్వర్యంలో టిడిపి నాయ కులు భూమా అభిమానులు కార్యకర్తలు పళ్ళాలు, మోటార్ సైకిల్ హారన్లు, విజిల్స్‌తో మోత మోగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొలిమి హుసేన్ వల్లి, మాబు షరీఫ్, గుత్తి నరసింహులు మౌలాలి ,అనీఫ్, ముల్లాజీమ్ అక్బర్ మహబూలాల్ జిలేబి షరీఫ్ సోను సాదాఫ్ అర్షద్ తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** పాములపాడు మండల కేంద్రంలో, లింగాల, భానుముకుల గ్రామాల్లో టిడిపి నాయకులు శనివారం రాత్రి విజిళ్లు, వెహికల్ సౌండ్స్, ప్లేట్లతో డబ్బులతో మోతమోగిద్దాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు గోవిందు, చంద్రశేఖర్, మండల తెలుగు యువత అధ్యక్షులు మధు కృష్ణ పాల్గొన్నారు. లింగాలలో టిడిపి నాయ కులు స్వాములు సర్పంచ్ బాల మల్లేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో డప్పుల మోత మోగించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టుకు నిరసనగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సౌండ్ వినిపించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. **ప్యాపిలి:** మండలంలో మోత మోగిద్దాం కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. ప్యాపిలిలోనిఅంబేద్కర్ సర్కిల్లో టిడిపి నాయ కులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజిల్లు వేస్తూ, ప్లేట్లను గరిటతో కొడుతూ నిరసనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ యాదవ్, చిన్న సుంకయ్య, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నడిగడ్డ నాగేంద్ర, గండికోట పెద్ద రామాం జనేయులు, ఎస్కే వలీ,ఖాజా పీర్, రంగాపురం మల్లికార్జున, చల్ల వీర, మణిదీప్, శివ కిషోర్, హర్ష, బ్యాంక్ శీను, పుల్లయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఆత్మకూర్:** చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ ఆత్మకూరులో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు 18వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లా డు తూ మాజీ సిఎం చంద్రబాబు నాయుడుపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసేంతవరకు దీక్షలను కొనసాగిస్తామని అన్నారు. దీక్షలో కూ ర్చున టిడిపి నాయకులు న్యామతుల్లా,సిద్దయ్య, నబీ రసూల్, శ్రీను, సుబ్బా రాయుడు, అశోక్, మల్లి, నాగేశ్వర రెడ్డి, నాగ శేఖర్, సూర్య నారాయణ రెడ్డి, చిన్న, లింగస్వామి, రహంతుల్లా, అమీర్ తదితరులకు శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, మండల అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా, రాష్ట్ర తెలుగుయువత అర్గనైజింగ్ సెక్రటరీ వెన్నా శ్రీధర్ రెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మల్లేశ్వర రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి నాగుర్ ఖాన్, రాష్ట్ర బిసి సాధికార సభ్యుడు రమేష్ గౌడ్, రామూర్థి, సుబ్బయ్య, అలి హుసేన్, శాబుద్దిన్, సతీష్, రామ నర్సయ్య, రవీంద్రా బాబు, మున్నా, ఆన్సర్, జంగాల పెద్దన్న, ఎస్తేరు తదితరులు సంఘీభావం తెలిపారు.

చాగలమర్రి : పాత బస్టాండ్ లో మూత మోగిస్తున్న తెలుగు తమ్ముళు

పాములపాడు : విజిల్ వేస్తు నిరసన తెలుపుతున్న నాయకులు

ఐక్య ఉద్యమాలకు సిద్ధం కండి : వ్యకాసం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

వ్యవసాయ కూలీలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని కొణిదెల గ్రామంలో వ్యవసా య కార్మిక సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక స్కూలు నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా బస్టాండ్ చేరుకొని అనంతరం జరిగిన సభ నిర్వహిం చారు. ఈ సందర్భ ంగా ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల పేదలు మరింత పేదలుగా.. ధనికులు మరింత ధనికులుగా మారుతున్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలనే కుట్రలను మోడీ ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు. వర్షాభావం వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు అదనంగా వంద రోజులు పనులు కల్పించాలని, భూమిలేని నిరుపేదలకు 3 ఎకరాలు భూ పంపిణీ చేయాలని, వ్యవసాయ కూలీలకు కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పకీరి సాహెబ్, సిఐటియు జిల్లా నాయకులు టి కే భాస్కర్ రెడ్డి, కే మద్దిలేటి, టిగోపాలకృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు బెస్తరాజు, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ నాయకులు కొంగర వెంకటేశ్వర్లు, యేసు రత్నం, శివ, బుజ్జి, హుస్సేన్, వెంకటరమణ రామ్మూర్తి, అయ్యన్న, శేఖర్, లక్ష్మన్న, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీగా వస్తున్న వ్యకాసం నాయకులు

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన జడ్పిటిసి

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు జడ్పిహెచ్ హైస్కూల్, ఏపీ మోడల్ స్కూల్‌లలో నిర్వహించే మధ్యాహ్న భోజనాన్ని పాములపాడు జెడ్పిటిసి జ్యోతి రామలింగేశ్వర రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. భోజనాన్ని రుచి చూని, అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. భోజనము సరిపోతుందా.. మంచిగా ఉందా అని అడిగారు. జగనన్న ప్రభుత్వం అందిస్తున్న బ్యాగ్స్, బుక్స్, షూష్ అందరికీ అందినాయ లేదా అని ఆమె ఆరా తీశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని పేద, ధనిక తేడా లేకుండా ప్రతి విద్యార్థికి ఆంగ్ల బోధన అందాలనే ఉద్దేశంతో ఇంగ్లీష్ మీడియం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి, సర్పంచ్ చంద్రారెడ్డి నాయకులు దర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జడ్పిటిసి జ్యోతి రామలింగేశ్వర రెడ్డి

ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో సత్యశోధక్ సమాజ్ వారోత్సవాలు

ప్రజాశక్తి-డోన్

ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ధర్మవరం గ్రామంలో ఎంపియుపి స్కూల్ నందు సత్యశోధక్ సమాజ్ స్థాపన వారోత్సవాలను శనివారం నిర్వహిం చిన్నట్లు ఐఎఫ్‌టియు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రంగనాయకులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా కె.రంగనాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 24న 1873న మహారాష్ట్రలోని పూణేలో సామాజిక హక్కులు, న్యాయం కోసం జ్యోతి బాపూలే స్థాపించారన్నారు. జ్యోతిబాపూలే భార్య సావిత్రిబాయి పూలే సహాయంతో పూణేలో బాలికల కోసం పాఠశాలను స్థాపించి మార్గదర్శకులయ్యారని అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుల, మత విద్వేషాలు రెచ్చగొడుతూ మనుషుల మధ్య భేదాలు విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధి కోసం ప్రజలను విభజించి పరిపాలిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ జగన్నాథ్‌రెడ్డి ఉపాధ్యా యులు శ్రీనివాసులు, సుదర్శన్, షేక్షావలి, సురేఖ, మొగులిషా, నాన్సియా, ప్రసన్న, విద్యార్థులు పాల్గొన్నారు.


జ్యోతిబాపూలే,సావిత్రి బాయ్ పూలేల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

వైసిపి మండలాధ్యక్షుడిగా అంబాల ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి - వెలుగోడు

వెలుగోడు వైసిపి మండల అధ్యక్షు డిగా అంబాల ప్రభాకర్ రెడ్డిని నియమి ంచినట్లు వైసిపి ఉత్తర్వులు జారీ చేసిందని నాయకులు దేశం తిరుపం రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడు తూ వైసిపి ఆయా మండలాలలో మండలాధ్యక్షులుగా ఉన్న వారిని మరలకొనసాగించే విధం గా నిర్ణయం తీసుకుందని తెలిపారు. అంబాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వెలుగోడు మండలానికి మరొక అవకాశంగా మండల అధ్యక్షునిగా తనను నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మద్దిలేటి స్వామి ఆదాయం రూ.6.13 లక్షలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండల పరిధిలోని వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి, అమ్మవార్ల ఆలయానికి రూ.6,13,907 లక్షల ఆదాయం వచ్చినట్లు దేవస్థానం ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ సీతారామ చంద్రుడు శనివారం తెలిపారు. తెల్లవారుజాము నుండి తలనీలాలు, స్వామివారి దర్శనం టికెట్లు, రూము బాడుగలు, లడ్డు ప్రసాదం, తోపుడుబండ్లు చిరు వ్యాపా రస్తుల వల్ల స్వామివారికి ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన పి గిడ్డారెడ్డి భార్య పి శైలజలు నిత్యన్నదాన సత్రానికి రూ.50 వేలు నగదు, పి సుధీర్ రెడ్డి కుమారుడు పి క్షితీజ్‌లు దేవాలయం అభివృద్ధికి రూ.1,00,116 నగదును విరాళం ఇవ్వడం జరిగిందని ఇఒ, చైర్మన్ తెలిపారు.

వడ్డెర సంక్షేమ సంఘం కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి - రుద్రవరం

చిత్తూరు జిల్లా వడ్డెర ఆడబిడ్డ భవ్య శ్రీపై జరిగిన అగత్యానికి నిరసనగా రుద్రవరంలోని అమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలిలో కొవ్వొత్తుల ప్రదర్శన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర సంక్షేమ సంఘం యూత్ నాయకు లు చంటి, వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు నారాయణ, నాయకులుశ్రీనివాసులు, చిన్న వీరయ్య, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వడ్డెర ఆడబిడ్డ భవ్య శ్రీ పై జరిగిన దారుణానికి బాధ్యులైన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పాత పెన్షన్ వర్తింపజేయాలి : ఎస్‌టియు

ప్రజాశక్తి - చాగలమర్రి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారంలోగా సిపిఎస్ వద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరిస్తానంటూ హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ ఇప్పుడు జిపిఎస్‌ను బలవంతంగా రుద్దడం సరికాదని ఎస్‌టియు మండల అధ్యక్షులు మస్తాన్ బాష, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, ఆర్థిక కార్యదర్శి మాబు హుస్సెన్‌లు అన్నారు. శనివారం మండలంలో జరిగిన ఎస్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించే వరకు పోరాడతామని తెలిపారు. కేజిబివి టీచర్లకు మినిమం టైం స్కేల్ వర్తిం పచేయకపోగా, 2 నెలలు అయినా జీతాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికి ప్రమోషన్ పొందినెలలు గడిచినా కొంత మంది పొజిషన్ ఐడి క్రియేట్ కాలేదనే సాకుతో జీతాలు చెల్లించరా అని ప్రశ్నించారు. ఆర్జిత సెలవు బకాయిలు, పిఎఫ్ లోన్ బకాయిలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర సాంకేతిక కమిటీ, రాష్ట్ర కన్వీనర్ నాగేంద్రకుమార్, మాజీ అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు శివశంకర్, ప్రసాద్, శేషాద్రి, నరశింహులు, మహబూబ్ బాష, సురేషప్ప, కృష్ణ శాస్త్రి, శ్రీనివాసులు, రమేష్ బాబు,వెంకటేశ్వర్లు, అంబటి భాస్కర్ రెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి : సభ్యత్వ నమోదు చేస్తున్న ఎస్‌టియు నాయకులు

స్వచ్ఛ ఆత్మకూరుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణాన్ని స్వచ్ఛభారత్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎం.ఎ. రషీద్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజగోపాల్లు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ మీదుగా రోడ్డుపై ఉన్న చెత్తాచెదారాన్ని రోడ్లు శుభ్రం చూసుకుంటూ గౌడు సెంటర్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు కార్మికులు కలిసి స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద పట్టణాలను శుభ్రపరిచే విధంగా ప్రజా ప్రతినిధులు అధికారులు పనిచే యడం జరుగుతుందన్నారు. పట్టణంలో 24 వార్డుల పరిధిలో నెలకొన్న సమస్యలపై పరిసరాల పరిశుభ్రత ఉంచి పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ముందుకు వెళ్తామని అన్నారు. ప్రజల ఆరోగ్య జాగ్రత్తలను దృష్టిలో ఉంచుకొని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పెను కొండ శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్లు పాణ్యం పార్వతి, సుగుణమ్మ, యూనిస్ రంగస్వామి, షఫీ ఉల్లా, మిట్ట కందల మహాబతుల, మున్సిపల్ అధికారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు సిబ్బంది

అక్టోబర్ చివరికి తాగునీటి సమస్య పరిష్కారం

- నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల

అక్టోబర్ నెల చివరి నాటికి బేతంచర్లలో తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు తెలిపారు. బేతంచెర్ల నగర పంచాయతీలో చైర్మన్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్ల సర్వసభ్య సమావేశం శనివారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ గోరుకల్లు రిజర్వాయర్ నుండి వాటర్‌గ్రిడ్ పథకం కింద అక్టోబర్ చివరి నాటిక అంతా బేతంచర్లలో తాగునీటి సరఫరాలో అందివ్వడం జరుగుతుందని, ప్రతి వీధిలో సిసి రోడ్లు డ్రైనేజీ విద్యుత్తు వంటి సమస్యలను కౌన్సిలర్ల ద్వారా, శివాలయం సిబ్బంది ద్వారా తెలుసుకొని సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలోని ఆయా కాలనీల ప్రజల సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడం జరుగుతుందని, కౌన్సిలర్ల, ప్రజల సహాయ సహకా రాలు అవసరమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర నాయక్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అమ్జాద్ బాష, వైస్ చైర్మన్ నాగ వెంకటేశులు,కౌన్సిలర్లు చింతల నాగిరెడ్డి, కోట్ల మధు, నాగజ్యోతి, ముబీనా, హుస్సేన్ బి, కో ఆప్షన్ వై ఎల్లయ్య, రాంగోపాల్, కుమారి, ఆంజనేయులు నగర పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి

వైసిపికి కొత్తపల్లి ఎంపిటిసి రాజీనామా

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండల కేంద్రమైన కొత్తపల్లి ఎంపిటిసిగా అలీ బాష వైసిపి పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అలీ బాష గత ఆరు సంవత్సరాలు నుండి వైసిపిలో కొనసాగుతూ వైసిపి తరపున కొత్తపల్లి ఎంపిటిసిగా పోటీ చేసి గెలుపొందాడు. రాజీనామా విషయంపై అలీ బాషను వివరణ కోరగా కొన్ని అన్నివార్య కారణాలవల్ల పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ రాజీనామా వైసిపి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డికి ఇవ్వడం జరిగి ందన్నారు. అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీ అధికార పార్టీకి రాజీనామా చేయడంపై పలువురు రాజకీయ నాయకుల్లో చర్చ కొనసాగుతోంది. అలాగే అవసరం వస్తే భవిష్యత్తులో తన ఎంపీటీసీ పదవికీ రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

శివపురం పెద్దవాగుపై హైలెవెల్ వంతెన నిర్మించాలి

ప్రజాశక్తి - కొత్తపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వీడి శివపురం పెద్దవాగుపై హైలెవెల్ వంతెన నిర్మించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు బొల్లు ప్రసాద్ బాబు యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం శివపురం లింగాపురం గ్రామాల మధ్య ఉన్న పెద్ద వాగు ప్రవాహాని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే శివపురం, లింగాపురం గ్రామాల మధ్య ఉన్న పెద్ద వాగు నీటి ప్రవాహానికి గ్రామ రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. కొద్దిపాటి వర్షానికి పెద్దవాగు ఉప్పొంగి ఉధృతంగా ప్రవహించడం వల్ల శివపురం, సింగరాజు పల్లి, చిన్న గుమ్మడాపురం, పెద్ద గుమ్మడాపురం, బట్టువారిపల్లి, ముసలమ డుగు, ఎర్రమఠం జానాల గూడెం, బలపాలతిప్ప తదితర గ్రామాల ప్రజలు ఆత్మకూరు వెళ్లడానికి అవకాశం లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో గ్రామాలకు వచ్చిన పలు పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు వంతెన నిర్మిస్తామని హామీ ఇస్తున్నారు తప్ప నిర్మించడంలో నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారని అన్నారు. గ్రామాలకు ప్రజా రవాణా స్తంభించి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించి ఈ గ్రామాల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కే రాజేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మించాల్సిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న దృశ్యం